క్లుప్తంగా

విప్, ఎమ్మెల్సీని కలిసిన పీఆర్టీయూ నాయకులు

జగిత్యాల: ఇటీవల నూతనంగా ఎన్నికై న పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనందరావు, అమర్‌నాథ్‌రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలను మంగళవారం మర్యాదపూర్వకంగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం జగిత్యాల విద్యారంగంపై చర్చించారు.

పోషకాహారం తీసుకోవాలి

జగిత్యాల: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని సీడీపీవో మమత అన్నారు. మంగళవారం జగిత్యాలలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తీవ్ర లోప పోషణ పిల్లలకు బాలామృతం ఇస్తున్నామని తెలిపారు.దట గర్భిణులే మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రైతాంగ పోరాట స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలి

కోరుట్ల: తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటి పోరాటాలు కొనసాగించాలని సీపీఐ జిల్లా నేత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారారం మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించారు. సాయుధ పోరాటాల ఫలితంగా హైదరాబాద్ సంస్థాన్ భారత యూనియన్‌లో విలీనం అయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెన్న విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తక్కళ్లపల్లి విద్యార్థినులు


దమ్మా సింధూ

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని దమ్మా సింధూ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై నట్లు పీడీ రాజేశ్ తెలిపారు. అండర్-16 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో సింధూ మొదటి స్థానంలో నిలిచి ఈనెల 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా క్యాంపస్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. సింధూను హెచ్‌ఎం రవీందర్, పీడీ రాజేశ్ అభినందించారు.

మల్యాల జెడ్పీ పాఠశాల విద్యార్థిని..


విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మల్యాల: మండలకేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని మర్రిపల్లి స్వాతిక రాష్ట్రస్థాయి ట్రైథ్లాన్ పోటీలకు ఎంపికై ంది. ఎనిమిదో తరగతి చదువుతున్న స్వాతిక 14ఏళ్ల విభాగంలో ట్రైథ్లాన్(లాంగ్ జంప్, 60మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్)లో రాణించింది. ఈనెల 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి సౌత్ జోన్ పోటీల్లో పాల్గొననుంది. హెచ్‌ఎం పి.నీరజ, పీడీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు స్వాతికను అభినందించారు.

దసరా గుట్టపై ప్రత్యేక పూజలు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల దసరా గుట్టపై శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. అనంత పద్మనాభ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి వ్రతం, అనంత వత్తుల పూజలు చేశారు.కరీంనగర్‌కు చెందిన మూగు హరిశంకర్-విజయ దంపతులు ఆలయానికి ఫ్యాన్ బహూకరించారు.


ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణ


జగిత్యాల అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో..


రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో..


కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో..

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జగిత్యాలరూరల్/కోరుట్ల/కోరుట్ల రూరల్/ధర్మపురి/రాయికల్/మెట్‌పల్లి/మల్యాల/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/కథలాపూర్/పెగడపల్లి/సారంగాపూర్: ప్రజాపాలన దినోత్సవాన్ని పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయాల్లో చైర్మన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, సింగిల్‌విండో కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కొండగట్టు అంజన్న ఆలయంలో ఆలయ ఈవో ఎం.రామకృష్ణరావు జెండాను ఆవిష్కరించారు కార్యక్రమాల్లో అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


ధర్మపురిలో జెండావిష్కరించిన ప్రభుత్వ విప్


సారంగాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..


పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో..

విశ్వకర్మ జయంతి వేడుకలు


విశ్వకర్మ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న శ్రావణి


పూజలు చేస్తున్న మన్మయ సేవా సమితి సభ్యులు

జగిత్యాలటౌన్: శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ విగ్రహానికి మంగళవారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి ప్రత్యేక పూజలు చేశారు.

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు చిట్టాపూర్, సిరిపూర్, రేగుంట, ముత్యంపేట గ్రామాల్లో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు పిప్పోజి శ్రీనివాస్, పొలాస రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాల, సిరికొండ, కథలాపూర్ గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, విశ్వకర్మ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రాయికల్: పట్టణంలోని వెంకటేశ్వర మన్మయ సేవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గాజోజి మురళీ, ప్రధాన కార్యదర్శి ఎనుగుర్తి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

జగిత్యాలటౌన్/ రాయికల్/మెట్‌పల్లి/ధర్మపురి/సారంగాపూర్/మల్లాపూర్: భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులు వేడుకలు నిర్వహించారు. జగిత్యాల ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీచేశారు. భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. మల్లాపూర్ పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మెట్‌పల్లి,రాయికల్ సారంగాపూర్‌లో బీజేపీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ధర్మపురిలో భిక్షకులు, భక్తులు, ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు.


మెట్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రవాసీ ప్రజావాణి' ఏర్పాటుపై కాంగ్రెస్ సంబరాలు

కోరుట్ల/మెట్‌పల్లి/ ఇబ్రహీంపట్నం: గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకోవడం, ప్రవాసీ ప్రజావాణి ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మెట్‌పల్లి పాత బస్టాండ్, ఇబ్రహీంపట్నం ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసీ ప్రజావాణిని ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి దేశాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం, మృతి చెందిన గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ఉచిత విద్యను అందించాలని నిర్ణయించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, పట్టణాధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షులు అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు క్యాతం తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుదిగాం గంగాధర్, రాజగోపాల్ గంథ్రాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్ గౌడ్ తదితరులున్నారు.


క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జగిత్యాలటౌన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్లోబల్ వార్మింగ్ నుంచి కాపాడుకునేందుకు మొక్కలు నాటాలని సూచించారు.

ఆరోగ్యకర సమాజమే లయన్స్‌క్లబ్ ధ్యేయం

మల్లాపూర్: ఆరోగ్యకర సమాజ నిర్మాణమే లయన్స్ క్లబ్ ధ్యేయమని, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని లయన్స్‌క్లబ్ రీజియన్ మాజీ చైర్మన్ శివ శ్రీనివాస్ అన్నారు. మల్లాపూర్‌లో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ అధ్యక్షుడు తోట రాజంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదల కోసం ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించడం సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజియన్ మాజీ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, సభ్యులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణపై బీఆర్‌ఎస్ నిరసన

మెట్‌పల్లి: తెలంగాణ సచివాలయం వద్ద మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంపై పట్టణంలో మంగళవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిరసన తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, నాయకులు ఉన్నారు.

'రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం సరికాదు'

మల్లాపూర్: రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం సరికాదని మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం ఆయన క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు తగిన సమయంలో బుద్ధిచెబుతారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, నాయకులు డబ్బా రమేష్‌రెడ్డి, ఉయ్యాల లక్ష్మణ్, నవీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ అస్తిత్వాన్ని సీఎం ఢిల్లీకి తాకట్టు'

జగిత్యాల: తెలంగాణ అస్తిత్వాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టిన ఘనుడు సీఎం రేవంత్‌రెడ్డి అని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలిస్సిన సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం నాలుగు కోట్ల ప్రజల అభీష్టాన్ని.. అస్తిత్వాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టడమేనని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు దిశగా ముందుకెళ్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

డీ-40 ఉప కాలువ ధ్వంసం


కాలువను పరిశీలిస్తున్న ఏఈ, రైతులు

కోరుట్ల రూరల్: మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామ శివారులో ప్రవహించే ఎస్సారెస్పీ డీ-40 ఉప కాలువ ధ్వంసమైంది. కాలువలో గడ్డి పెరిగి నీళ్లు సరిగా ప్రవహించటం లేవనే కారణంతో చిన్న మెట్‌పల్లికి చెందిన ఓ రైతు జేసీబీతో గడ్డి తొలగించాలని ప్రయత్నించగా, గడ్డితో పాటు సిమెంట్ రెయిలింగ్ కూడా ధ్వంసమైందని పలువురు రైతులు పేర్కొన్నారు. రెయిలింగ్ ధ్వంసం కావటంతో నీళ్ల ప్రవాహానికి కాలువ కోతకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. రెయిలింగ్ ధ్వంసమైన చోట మరమ్మతు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ధ్వంసమైన ప్రాంతాన్ని ఏఈ మంగళవారం పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఏఈ పేర్కొన్నారు.



సారంగాపూర్: గ్రామ శివారుల్లోని తూర్పు వైపు ఉన్న రైతుల వ్యవసాయ భూముల్లో 11 కేవీ విద్యుత్ లైన్లలో సమస్య ఏర్పడినప్పుడు లైన్లను సరిచేయడానికి గతంలో ఒక్క ఎయిర్ బ్రేకర్ స్విచ్ఛ్ (ఏబీ స్విచ్ఛ్)ను ఏర్పాటు చేశారు. మల్లెతోట సమీపంలో ఏర్పాటు చేసిన ఎయిర్ బ్రేకర్ స్విచ్ఛ్ కింద గతంలో రెండు 11 కేవీ లైన్ల కింద దాదాపు 200 విద్యుత్ పంపుసెట్లు నడుస్తుండేవి. ప్రస్తుతం వీటి సంఖ్య 350 వరకు చేరింది. దీనితో ఏ ట్రాన్స్‌ఫార్మర్‌లో సమస్య ఏర్పడినా ఈ ఎయిర్‌బ్రేకర్‌ను ఆఫ్ చేయాల్సి వస్తుంది. దీంతో రైతులందరికీ ఇబ్బంది కలుగుతోంది. మరో రెండు ఎయిర్ బ్రేకర్ స్విచ్ఛ్‌లు ఏర్పాటు చేస్తే సమస్య ఉండదని రైతులు చెబుతున్నారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
సతీశ్, ఏఈ,ఎన్పీడీసీఎల్,సారంగాపూర్ సెల్ నం: 9440811470

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

గ్రామాల్లో 'స్వచ్ఛతా హీ సేవ'


జగ్గాసాగర్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటి,స్వచ్ఛతపై వీధుల గుండా మంగళవారం ర్యాలీ నిర్వహించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ మొక్కల సంరక్షణకు ప్రతి పక్కరు పాటుపడాలన్నారు. కార్యక్రమాల్లో మెట్‌పల్లి మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్,కార్యదర్శులు ప్రశాంత్,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో జగదీశ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సతీష్, ఆర్‌ఐ సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : అమ్మపేరు మీద ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా అమ్మపేరు మీద వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎపీయం శంకర్, ఎపీవో కొమరయ్య, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, పంచాయతీ, ఈజీఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

పెగడపల్లి: గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని అధికారులు ప్రజలకు సూచించారు. మండలంలో మంగళవారం స్వచ్ఛత హీ సేవా పేరిట అధికారులు పలు కార్యక్రమాలు చేపట్టి పరి శుభ్రత, వైద్య సంరక్షణ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పచ్చదనం కోసం మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సారంగాపూర్: అమ్మపేరున ఒక మొక్క నాటి పెంచితే ఎప్పటికి గుర్తుండిపోతుందని బీర్‌పూర్ ఎంపీడీవో లచ్చాలు అన్నారు. మంగళవారం బీర్‌పూర్ మండలం తుంగూర్‌లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపివో స్వప్న, ఫీల్డ్‌అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

జగిత్యాలటౌన్: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలోని మాజీ కేంద్ర హోంమంత్రి, దివంగత సర్దార్ వల్లభాయ్ విగ్రహానికి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు రంగు గోపాల్, ఆముద రాజు, నాయకులు పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని రామాజీపేటలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్ల బాయ్‌పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల మహేశ్, తిప్పిరెడ్డి రాజశేఖర్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కంటి సత్యనారాయణ, నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వినాయక నిమజ్జనం

జగిత్యాలరూరల్/రాయికల్/సారంగాపూర్ /మల్లాపూర్/ధర్మపురి: జగిత్యాల అర్బన్ రూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం వినాయక నిమజ్జన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథులను భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి ఆయా గ్రామాల్లోని చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.


మల్లాపూర్‌లో వినాయక నిమజ్జన శోభాయాత్రలో యూత్ సభ్యులు


కోరుట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్


సారంగాపూర్‌లో నిమజ్జనోత్సవంలో యువకులు


ధరూర్‌లో..


ధర్మపురిలో మహిళల పూజలు


కోరుట్లలో నిమజ్జనోత్సవానికి హాజరైన ప్రజలు


జగిత్యాల టౌన్: నిమజ్జనోత్సవంలో సందడి